విజయలక్ష్మి మురళీధర్



# ఓ డాక్టరూ నువ్వు దేవుడివా?

ఇంట్లో అడుగు పెట్టిన డాక్టర్ సారధికి మూతి ముడుచుకు కూర్చున్న భార్యని చూసేసరికి అర్ధమయిపోయింది. ఆమె అలిగిందని.

'ఈయనొక్కరే డాక్టరున్నారా ఈ లోకంలో! పెళ్ళాన్ని పిల్లల్ని నిర్లక్ష్యం చేసి ఎప్పుడూ ఆ హాస్పిటల్ లోనే పడుండాలనుకున్నప్పుడు పెళ్ళెందుకు చేసుకోవడం?

అది ఆమె మనసులో ఒకసారి కదిలినమాట.

"సరూ, ఎమర్జెన్సీ కేస్ మూలంగా లేటైంది" సంజాయిషీ చెప్పుకుంటున్న అతని కళ్ళలోకి చూసింది సరోజ.

సారధి చూపుని తట్టుకోలేకపోయింది.

ఒక ప్రాణాన్ని నిలబెట్టి వచ్చిన అతను తన మూలంగానే ఏదో తప్పుచేసిన వాడిలా చూస్తున్నాడు ఛీ...ఛీ...తనెంత నీచురాలు అనుకుంది.

అతనికి జవాబేమీ ఇవ్వకుండా నవ్వేసింది.

"అమ్మయ్య మూడ్‌లోకి వచ్చావా?" దగ్గరికి తీసుకున్నాడు ఆమెని.

"ఆ మీరిలాగే ఆలస్యంగా రండి. విడాకులు ఇచ్చేస్తా..."

ఆమెనింకో మాట మాట్లాడనీయలేదతడు.

ఆమె అలా అలగడం 'అతను సంజాయిషీ ఇచ్చుకోవడం, క్షమాపణలూ ఇవన్నీ వారికి మామూలే.

అతను డాక్టరు. కేవలం డబ్బు సంపాదించడం కోసం అతను డాక్టరీ చదువలేదు. వైద్యం చేసి రోగుల్ని ఆదుకుందాం అన్న తపనతోబాటూ, తన సహజ తెలివితేటలతో మంచి మార్కులు తెచ్చుకుని మెడికల్ కాలేజీలో సీటు సంపాదించాడు.

డిగ్రీ వచ్చింది.

పోస్టు గ్రాడ్యుయేషన్ అయింది.

ఉద్యోగం రావడం అదృష్టం.

అతనికీ, అతను ఇకముందు సంపాదించబోయే డబ్బుకీ విలువ కట్టేసి, మేమింత కట్నం ఇస్తాం అంటే మేమింత ఇస్తాం అంటూ క్యూలో నిలబెట్టారు మహామహులు తమ కూతుళ్ళని.

కానీ అందరినీ తీసిపారేసి, తను డాక్టరూ అని కూడా తెలియని ఒక అమ్మాయికి మనసిచ్చేసి, కట్నం ఏమాత్రం తీసుకోకుండా పెళ్ళి చేసేసుకున్నాడు.

పేషంట్లు పేషంట్లు అంటూ తనకున్న సమయంలో మూడొంతులు హాస్పిటల్‌లోనే గడిపేసే అతనిని పిచ్చివాడు అంటారు

పేషంట్లు అతన్ని దేవుడు అని ఆరాధిస్తారు. అది చాలామందికి గిట్టదు.

ఎవరు ఎలాగ అనుకున్నా అతనో మంచి డాక్టరుగా అందరికీ తెలుసు.

**ఆవిడ ఎప్పుడూ తల విరబోసుకుని ముఖం నిండా పసుపుతో, నుదట ఓ నిమ్మకాయ సైజంత బొట్టుతో వుంటుంది. అది చూసిన చిన్నపిల్లలు భయపడతారేమో కాని, ఆవిడమీద నమ్మకంవున్న వారికి ఆమె దేవత.**

అతని భార్యకి అతని తోడిదే లోకం రోగుల ధ్యాసలో పడి తనని నిర్లక్ష్యం చేస్తున్నాడన్న బాధ అప్పుడప్పుడూ తలెత్తినా, అతను రోగులకి చేసే సేవకీ, త్యాగానికీ ఉప్పొంగిపోతుంది.

అతనికి మంచిపేరు రావడం తనకే గర్వాన్ని కలిగిస్తుంది, కనుక వీలయినంతవరకూ అతనికి తన సహకారాన్ని అందచేస్తుంది ఆమె

వారికి ఒక మూడేళ్ళ కొడుకు. వారు ఏం చేసినా ఆ బుజ్జిగాడి సుఖం కోసమే, భవిష్యత్తు కోసమే చేస్తారు.

* * *

"ఏందిక్కా గట్ల కూసున్నారు?" అప్పుడే పట్నంనించి వచ్చిన మల్లేసు ఆశ్చర్యంగా అడిగాడు.

అక్కడ ఒక పదిమంది దాకా ఆడవాళ్ళు గుంపుగా కూర్చున్నారు. చాలా దిగులుగా వున్నారు. ఏమీ పాలుపోనట్లు కొంతమంది తలలు కొంతమంది గడ్డాలు పట్టుకు కూర్చున్నారు.

"అంజిగాడికి కడుపులనొస్తంది గదా! గిప్పుడేమో మాటకూడ ఒస్తలేదాయె. ఈ అమాసెల్లిందంటే దక్కడంట" గొల్లుమంది మల్లేసు అక్కా, అంజిగాడి తల్లి.

"మరిగాకుంటే ఏమైతది. ఆడు దక్కడు నేను కూడా సెప్తున్న..." ఒక్క అరుపు అరిచాడు మల్లేసు ఆవేశంతో.

అతనికి అలా కోపం రావడంలో అర్థం లేకపోలేదు.

అంజిగాడికి పదేళ్ళుంటాయి. వాడు ఆ పూరి గుడిసెల్లో పెరిగినా మిగతా పిల్లల్లాగా చింకి బట్టలతోనూ, చీమిడి ముక్కుతోనూ ఎప్పుడూ ఉండలేదు.

ఇస్త్రీ లేకపోయినా మల్లెపువ్వుల్లా వుతికిన బట్టల్నే వేసుకునేవాడు. నూనె లేకపోయినా వాడి

జుట్టు ఎప్పుడూ నీట్‌గా దువ్వి వుండేది.

వాడిని చదివించి దొరబాబుని చేయాలన్న కోరిక వాళ్ళమ్మకి అందుకే వీలయినంతవరకు దొరబాబులానే తయారుచేసేది.

ఒక్కడే కొడుకు. వాడు పెద్దయి సూటూ, బూటూ వేసుకుని పెద్ద ఆఫీసరు కావాలన్న కోరిక నర్సమ్మకి.

ఈ రోజుల్లో తమ లాంటి వారికే ఆఫీసర్లయే అవకాశం ఎక్కువగా వుందని కూడా విన్నది.

అందుకే వాడిని స్కూల్లో వేసింది. వాడె లాగో నాలుగో తరగతిదాకా వచ్చాడు.

నర్సమ్మ రెండు మూడిళ్ళలో అంట్లుతోమి సంపాదిస్తుంది. ఆమె మొగుడు కూలిపనిచేస్తాడు. అతను సంపాదించినదాంట్లో సగంపైగా తాగుడుకే అయిపోతుంది.

శుభ్రంగా తిరుగుతున్న అంజిగాడికి సరిగ్గా నెలరోజుల క్రితం విపరీతమైన కడుపునెప్పి వచ్చింది.

నాటువైద్యుడిచ్చిన మందుకి తగ్గినట్లే తగ్గి మళ్ళీ వారమయ్యాక తిరగబెట్టింది. అందుకే ఇంగ్లీషు మందుల మీద నమ్మకంపోయింది వారికి.

"ఏహే మందులేస్తరంట, మందులు, మంత్ర మేయించురి" కసురుకుంది బోడిసలహాలివ్వడం తప్ప వేరే పనిలేని యాదమ్మ.

అవునంటే అవునన్నారు అందరూ ఒక్కుమ్మడిగా

"సత్తయ్యకు గయాలగిట్లనే కడుపులనొస్తనే జల్ది మంచిగ చేసిండు మా తురకోడు. ఆడికే తీసకపోరాదు ముందుగాల" వేసుకున్న జర్దాపానుని నమిలి తుపుక్కున ఉమ్మేస్తూ చెప్పింది రసూల్‌బీ.

ఆమె మాటల్ని విన్నవారికి మంచి నమ్మకం కుదిరిపోయింది.

మూలుగుతున్న కుర్రాడిని అలాగేనడిపించుకు తీసుకెళ్ళారు తురకాయన దగ్గిరకి మంత్రం వేయించడం కోసం.

బారెడు గెడ్డంతో, అచ్చం మాయల మరాఠీలా వున్నాడు ఆ సాయిబు.

ముందుగా తల్లీ కొడుకుల్ని తలారా స్నానం చేయమన్నాడు.

ఇద్దర్నీ ఒక మంచం మీద పడుకోబెట్టి దిట్టంగా సాంబ్రాణి పొగవేశాడు.

ఏవేవో మంత్రాలు చదివాడు.

అంతవరకూ చేస్తే రెండు రూపాయలు.

పిల్లాడికి కీడుందని తాయెత్తు కట్టించాడు.

దానికి ఇంకో ఆరు రూపాయలు సమర్పించుకుని రోగం పూర్తిగా తగ్గిపోయినట్లే సంబరపడి



పోయి ఇంటికి తిరిగివచ్చారు నర్సమ్మా నర్సమ్మ మొగుడూనూ.

కానీ అర్ధరాత్రికి వాడికి మళ్లీ కడుపునెప్పి వచ్చింది. బాధకి కప్పుఎగిరిపోయేట్టు అరిచాడు.

"కనకదుర్గమ్మ వొంటి మీది కొచ్చుంటది. లేకుంటే వేములవాడకి వొ స్తననయిన మొక్కుకో నర్సమ్మా" ఒక ముసిలమ్మ తన అభిప్రాయాన్ని తెలిపింది.

"లేకుంటే ఆచచ్చిన్ది చేతబడి చేయించుంటది" నర్సమ్మ గుర్రుమంటూ పక్కగుడిసె కేసి చూసింది.

కొన్ని రోజుల క్రితం, నీళ్ల పట్టుకునే బిందె నాదిముందంటే నాది ముందని పంపు దగ్గర మొదలయిన ఆడాళ్ళ కొట్లాట, మొగాళ్ళు కల్పించుకుని, చొక్కాలు చించుకునేదాకా వచ్చింది.

అందుకే ఆ పక్క గుడిసెలోని లచ్చవ్వ ఏదో చేయించుంటుందని అందరూ తిట్టుకున్నారు. శాపనార్థాలు పెట్టారు.

సరిగ్గా అదే సమయానికి పదికిలోమీటర్ల దూరంలో వున్న పట్నంలో కొలువు చేసుకుంటున్న మల్లేసు వచ్చాడు. సంగతి విన్నాడు.

మందులు వాడకుండా మంత్రాలేయిస్తున్న వారిని పట్టుకుతిట్టాడు.

వెంటనే పిల్లాడిని పట్నంలోని పెద్దాసుపత్రికి మోసుకెళ్ళారు.

మందులు పడ్డాయి. నెమ్మదించి నెప్పితగ్గింది.

పిల్లాడు నవ్వాడు.

అన్నం తిన్నాడు.

డాక్టర్లు ఇచ్చిన మత్తుమందుకి, నెప్పి అని ఏడవకుండా హాయిగా రెండు రోజులు నిద్రపోయాడు అంజిగాడు.

తల్లి నర్సమ్మ కళ్ళలో ఆనందభాష్పాలు.

పొద్దున్నే బెడ్ మీది నుంచి వార్డ్‌బాయిస్ పిల్లాడిని లేవదీసుకెళ్ళడం చూసింది.

"నా కొడుకుని యాడకు తీసుకబోతున్నరు?" అంటూ అడ్డుకుంది.

"కడుపుకి ఫొటో తీస్తరు గంతనే" ఒక వార్డ్‌బాయ్ ఆమెకి నచ్చచెప్పాడు.

తరువాత డాక్టరు అంజిగాడి తల్లిదండ్రుల్ని రూమ్‌లోకి పిలిచి

"మీ అబ్బాయికి ఆపరేషను చేయాలి" అని చెప్పాడు.

ఆపరేషను అంటే కడుపుకోస్తారని మాత్రమే తెలుసు వారికి.

తన బిడ్డ కడుపు కోసేస్తారంటే భరించలేక పోయింది ఆ తల్లి

అయినా ప్రస్తుతం వాడికి ఏ బాధాలేదు అయినా కడుపుకోస్తారట 'నాకొడుకుని చంపేయడానికి కాకపోతే' అంటూ లబోదిబోమంది నర్సమ్మ.


మర్నాడు సిస్టర్లూ, డాక్టర్లూ మరెవ్వరూ దరిదాపుల్లో లేనప్పుడు గుట్టుచప్పుడుకాకుండా పరారయిపోయింది నర్సమ్మ కొడుకుతోసహా.

కానీ ఏం లాభం? అప్పుడు హాస్పిటల్‌లో అన్ని నెప్పులూ తగ్గిపోయిన కుర్రాడికి మళ్ళీ నాలుగురోజుల తరువాత నెప్పి అని మెలికలు తిరిగిపోసాగాడు.

ఏమీ తోచలేదు.

ఇక లాభంలేదని, అందరి సలహా మీదా,

నచ్చకపోతే... —రామకృష్ణ






## వయసు

కామాక్షి, మీనాక్షి మాట్లాడుకుంటున్నారు.

"నన్ను చూసి చాలామంది మా చెల్లెలనుకుంటారు..." అంది కామాక్షిగర్వంగా.

"అలాగా! అయితే మీ చెల్లెలు అంత పెద్దదాన్లా కనిపిస్తుందన్నమాట!" అంది మీనాక్షి తెలివిగా.

—ఎ వి ఆర్. (హైద్రాబాద్)

నర్సమ్మా మొగుడూ పిల్లాడిని భుజాన్నేసుకుని దేవునిమాట చెప్పే మల్లమ్మ దగ్గరకి తీసుకెళ్ళారు.

గుడిలో దేవుడి సంగతేమోకానీ ఆమె అంటే అక్కడందరికి ఎనలేని పూజ్యభావం. దేవుడంతటి గొప్పదావిడ.

గుళ్ళో దేవుడి గొంతులోనిమాటని చెప్పే శక్తి ఆవిడకుంది. ఆ సమయంలో పూనకం వచ్చినట్లు ఊగిపోతుంది.

ఆవిడ ఎప్పుడూ తల విరబోసుకుని ముఖం నిండా పసుపుతో, నుదుట ఓ నిమ్మకాయ సైజంత బొట్టుతో వుంటుంది. అది చూసిన చిన్నపిల్లలు భయపడతారేమోకాని, ఆవిడ మీద నమ్మకంవున్న వారికి ఆమె దేవతలాగా కనబడుతుంది.

అంజిగాడిని ఆమె ముందు పడుకోబెట్టారు. ఆమె చాలాసేపు సూటిగావాడి కళ్ళలోకిచూసింది.

ఆమె ఏం చెబుతుందోనని అతి వినయంగా చేతులు కట్టుకుని నిల్చున్నారు నర్సమ్మా మొగుడూనూ. అర్పించుకోడానికితెచ్చిన కొబ్బరికాయా పూలూ, పళ్ళూ పక్కన బెట్టారు.

ఏవో మంత్రాలు చదవిందామె.

"ఈ పోరగాడి మీదకు దేవుడెక్కిండు. శాంతి చేయాల" అంది.

రెండురోజుల తరువాత పిల్లాడితోసహా అయిదు నిమ్మకాయలు, కొబ్బరికాయలు, కోడిపిల్ల, తెల్లచీర తీసుకురమ్మనిచెప్పి పంపింది

కానీ మర్నాడు తెల్లారి ఆవిడ దగ్గరకి తీసుకెళ్ళాలనగా అర్ధరాత్రి నుంచి కడుపునెప్పిఅంటూ ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి మాటలేకుండా అయిపోయాడు అంజిగాడు.

అదే సమయానికి తెల్లారగా వచ్చాడు మల్లేశు. అక్క నర్సమ్మ చెప్పిన సంగతి విని గుడిసె



## విశాలమైంది

"మా దేశం చాలా పెద్దది ఓ మూల నుంచి మరోమూలకి రైలుమీద వెళ్ళాలంటే కనీసం మూడునాలుగురోజులు పడుతుంది" అన్నాడు అప్పారావు, ఆండర్సన్‌తో.

"ఓ...అయ్‌సీ...అలాంటి రైళ్ళు యాభై ఏళ్ళక్రితం మా దేశంలోనూ వుండేవట..." అన్నాడు ఆండర్సన్ మామూలుగా.

—వెంకటాద్రి (విశాఖపట్నం)

లోపలికివెళ్ళి అంజిగాడిని చూశాడు

అంతే వెంటనే వాడిని భుజానవేసుకుని ఇంకొక్క నిముషం కూడా ఆలస్యం చేయకుండా పట్నంవైపు బయలుదేరాడు

ఆ వూరి పెద్దలతోబాటూ, పదిపదిహేను మంది దాకా వెనకాలే బయలుదేరారు.

*   *   *

డాక్టరు సారధి డ్యూటీఅయిపోయింది ఇంటికని బయలుదేరబోతుండగా, డ్యూటీ సర్జికల్ ఆఫీసరు పరుగు పరుగున అతని దగ్గిరకివచ్చాడు.

"డాక్టర్ సారధీ మా ఇంట్లో రిలేటివ్‌కి సీరియస్‌గా వుందట. ముందునేవెళ్ళి చూసి రావాలి. ప్లీజ్ డ్యూటీ చేస్తారా?"

వెంటనే సారధికి బుజ్జిగాడికి వంట్లో బాగా లేదన్న సంగతి గుర్తుకొచ్చింది. ఏమండీ ఈ రోజయినా తొందరగారండీ అని అడుగుతున్న సరోజ ముఖం గుర్తుకి వచ్చింది.

"నో, నాక్కూడా వీలులేదు సారీ.." నెమ్మదిగా చెప్పాడు సారధి.

"అయ్యయ్యో. ఇంకెవరినయినా రిక్వెస్టు చేద్దామంటే అందరూ వెళ్ళిపోయారు. పోనీ ఒక్క గంట మాత్రమే చేసిపెట్టండి ఇంతలోకి నేనే వచ్చేస్తాను" దీనంగా అడిగాడు ఆ డాక్టరు.

కొంచెంసేపు తటపటాయించి, "సరే! తొందరగా వచ్చేయండి ఆల్ రెడీ అయామ్ వెరీ లేట్" అన్నాడు సారధి.

ఎదుటివాడికి జవాబివ్వలేనీ, మెతగ్గా వుండేవాడి మనుగడా ఈ లోకంలో ఎలా వుంటుందయ్యా అంటే ఇలాగ అని సారధి వేలెత్తి ధైర్యంగా చూపించవచ్చు.

అలాగ సారధి డ్యూటీలో వున్న సమయంలోనే, మల్లేసు బృందం అంజిగాడిని భుజాన్నేసుకొచ్చారు వాళ్ళని కాజ్యువాలిటీ మెడికల్ ఆఫీసరు పంపాడు.

టేబిల్‌మీద కొనవూపిరితో వున్న అంజిని చూసేసరికి జాలివేసింది డాక్టర్ సారధికి. కళ్ళు తేలవేసేస్తున్న వాడిని నార్మల్ కండిషన్‌కి తెస్తేగానీ ఆపరేషన్ చేయడానికి వీలులేదు.

డ్రిప్ పెట్టి, కావల్సిన ఇంజక్షన్లు సిస్టర్ని ఇమ్మని చెప్పాడు.

నర్సమ్మని చూసిన సారధికి గతంలో వారు అంజిని ఎడ్మిట్ చేయడం, మూర్ఖంగా తిరిగి తీసుకెళ్ళిపోవడం గుర్తుకి వచ్చింది.

చేతులారా కొడుకు చావుని కొనితెచ్చుకున్న ఆ మూర్ఖుల పీకలు నులిమేయాలన్నంత కోపం వచ్చింది.

"డాక్టర్ సాబ్! మా అంజిగాడికెట్లుంది?"

"ఎలా వుంటే మీకెందుకయ్యా, అవతల రూమ్‌తో ఏడవండి. మీ మొహాలు నాకు చూపించవద్దు" ఆ తన ఇన్నేళ్ళ సర్వీసులో ఎప్పుడూ ఎవ్వరినీ కసురుకుని వుండడు.

వాళ్ళు వెనుదిరిగి వెడుతుండగా సిస్టర్ పరిగెత్తుకుంటూ వచ్చింది.

"డాక్టర్! దట్ బాయ్ ఈజ్ డెడ్"

ఆ సంగతి ముందు ఊహించినదే కాబట్టి, సారధి కొత్తగా ఏమీ బాధపడలేదు.

అర్ధంకాక బిత్తరచూపులు చూశారు నర్సమ్మా మొగుడూ.

అర్ధం అయాక లబోదిబోమన్నారు.

అందరూ ఏకమై గొల్లుమన్నారు.

కాస్సేపు ఏడ్చేశాక సిస్టరు అందరినీ బయటికి పొమ్మంది.

తలలు ఎత్తినవారికి, తల పట్టుకు కూర్చున్న డాక్టరు యముడిలా కనిపించాడు.

హాస్పిటల్‌కి తేగానే, అంజిగాడు నిటారుగా లేచి కూర్చుంటాడనుకున్నారు. ఈ డాక్టరు వాడిని బతికించకపోగా, కసురుకుని అవతలకి పొమ్మన్నాడు. వాడికి మందులిచ్చి స్వయంగా చూడకపోగా, సిస్టరమ్మకి అప్పజెప్పేసి వూరుకొన్నాడు.

ఆసుపత్రిలో చచ్చిపోయేవారు కూడా బతికి బయటపడాలి ఆసుపత్రులున్నదే అందుకు.

కానీ ఇప్పుడు అంజిగాడిని చంపేశారు.

ఆహా ఈ డాక్టరే చంపేశాడు.

అంతే సారధిమీదకి ఎగబడ్డారు అందిరూ.

నానా బూతులూ తిట్టారు.

అక్కడున్న పరికరాలన్నింటినీ ధ్వంసం చేశారు.


ఒకడు సారధి కాలరు పట్టుకున్నాడు. కొట్టడానికి ఆయత్తమవుతుండగా వార్డ్‌బాయిస్ తప్పించారు.

ఆ హఠాత్సంఘటనకి సారధికి షాక్ తిన్నట్లే అయింది.

తప్పు తమదగ్గిర పెట్టుకుని, ఎదుటివాడిమీదే లంఘించే మనుష్యుల్ని మొట్టమొదటిసారి చూసిన సారధికి లోకం తల్లక్రిందులయిందా అనిపించింది

బయటికి వెళ్ళిపోయి వారు అరుస్తున్న అరుపులకి అతని గుండెల్లో గునపాలు పొడుస్తున్నట్లే అయింది.

మేనేజరు —మల్లిక్



అక్కడితో సద్దుమణుగుతుందనుకున్న ఆ గొడవ ఇంకా విజృంభించింది.

కొంతమంది అవకాశవాదులూ, అడ్డదోవల గుండా వెళ్ళి పాప్యులారిటీ తెచ్చుకోవాలనుకునే చిల్లర నాయకుల దృష్టిలో పడింది ఇదంతా. దీంట్లో తలదూరుస్తే కనీసం తమ పేరు పేపర్లో పడుతుందికదా అని ఆలోచించారు.

మల్లేసు బృందం వారి గోడు విన్నారు. 'మీకు సహాయం చేస్తాం, ఆ డాక్టరుకి శిక్షపడేట్లు చేస్తాం' అని హామీ ఇచ్చారు

డాక్టర్లు ప్రజలకి చేసే అన్యాయాల గురించి లెక్చర్లు దంచారు

రకరకాల పుకార్లూ, నినాదాలూ ఉద్భవించాయి.

ఈ సంఘటనని హైలైట్‌గా చేస్తూ కొన్ని పత్రికలు ప్రకటించాయి.

ఈ గగ్గోలు పదవులనబడే కుర్చీల్లో కూర్చున్న వారి చెవినబడింది.

ఈ దేశ సౌభాగ్యం ఎవరి సుఖశాంతులమీద ఆధారపడి వుందో, ఆ వర్గంవారే ఎదురుతిరిగితే రేపు తమ గతి ఏమవుతుంది?

వెంటనే వారిని చల్లబరచాలి అంటే వారికి అసంతృప్తిని కలిగించినవాడికి శిక్షపడాలి

ఒక ఎంక్వయిరీ కమిటీని నియమిస్తాం అన్నారు. గోడలమీద పోస్టర్లు వెలిశాయి. డాక్టర్లకి జీతాలివ్వబడతాయి, కనుక ఎవరూ డబ్బు ఇవ్వనవసరం లేదు. ఏ డాక్టరయినా డబ్బు అడిగిన పక్షాన వెంటనే పై అధికారులకి తెలియ జేయండి అని.

ఆ నిమిషాన లోకానికి డాక్టర్లంతా విలన్లలా కనిపించారు.

ఏ బుర్ర వున్నవాడూ అంజిగాడి కేస్ హిస్టరీని చూసిన పాపాన పోలేదు

ఏ పదవి వున్నవాడూ, డాక్టరు సారధి సర్వీసు రికార్డుని చూడాలని ప్రయత్నం చేయలేదుకదా, తమ చేతుల్లో వున్న ఒకే ఒక ఆయుధాన్ని ఉపయోగిస్తూ వెంటనే సారధికి ట్రాన్స్‌ఫర్ అన్నారు.

అలా ఎందుకు చేశారయ్యా అంటే, అది ప్రభుత్వానికీ, అధికారానికి సంబంధించినదవుతుంది.

తోటి డాక్టర్లెవరూ కనీసం సానుభూతి కూడా చూపలేదు. మనకెందుకొచ్చింది అని వూరుకున్నారు. రేపు తమకికూడా అలాటి ఆపద రావచ్చు అన్న ఆలోచన ఎవరికీ రాలేదు ఎవరూ ఎదిరించి అడిగే ప్రయత్నం చేయలేదు.

కనీసం ఆ చదువురాని మూర్ఖులకున్నంత యూనిటీ కూడా లేకపోయింది ఈ చదువుకున్న పండితులకి.


సారధిమటుకు ఈ అన్యాయాన్ని తట్టుకోలేకపోయాడు. తను చేసిన పాపం ఏమిటో అతనికి అర్థంకాలేదు.

తను ఇంతకు ముందు ఎంతోమందిని తన నేర్పరితనంతో, తెలివితేటలతో చావునుంచి తప్పించాడు. అప్పుడు ఎవరూ పొగడ్త కాదుకదా, తన ప్రతిభని గుర్తించడానికి కూడా ప్రయత్నం చేయలేదు. కానీ తన తప్పు లేకుండానే ఒక పేషంటు ప్రాణాలు పోయాయని గొడవ చేస్తున్నారు.

తను ఇన్నేళ్ళూ శ్రద్ధతో. ఒక యాగంలా చేపట్టిన వైద్య నిపుణతకంటే, చదువురాని ఆ మూర్ఖుల మాటకే అంత విలువా?

కాన్సర్ !

—పండరినాథ్






## వంగనిది

"మొక్కయి వంగనిది మానై వంగుతుందా? అనే సామెత శుద్ధ తప్పు" అన్నాడు బాబీ, నానీతో

"ఎలా చెప్పగలవు?" అడిగాడు నానీ.

"మరి మా బామ్మ చూడు...ఎలావంగిపోయిందో..." అన్నాడు బాబీ.

—సి. మంగపతిరావు (సికింద్రాబాద్)

వారికి నచ్చచెప్పే ప్రయత్నం ఎవరూ చేయరే?

ఇన్నాళ్ళూ తను స్నేహితులని నమ్మినవారు ఎవరూ కనీసం మాట సాయం కూడా చేయరే?

లోకంపోకడ తెలియని అతని తల ఇటువంటి ప్రశ్నలతో బద్దలయింది.

* * *

అర్ధరాత్రి భర్త పక్కలో లేకపోవడం గమనించిన సరోజ లేచింది.

పెరట్లో మోకాళ్ళమీద తలపెట్టుకుని రోదిస్తున్నాడతడు.

అతనిని ఆ స్థితిలో ఏనాడూ చూడలేదు.

మంచితనమే తన భర్త వెనకేసుకున్న ఆస్తి అని ఆమెకి తెలుసు.

ఆటువంటివాడిని ఇంతటి మనస్తాపానికి గురిచేసిన లోకంమీద ఆమెకి కోపం.

అతని దుఃఖం ఆమె గొంతులో ఇమిడి వుంది.

అతని దగ్గరగావెళ్ళి అతని తలమీద రాసింది.

తలెత్తిన అతను పసిపిల్లవాడిలా ఆమె ఒడిలో వాలిపోయాడు.

అలా ఒకరి ఒడిలో ఇంకొకరు రోదిస్తూ ఎంతోసేపు వుండిపోయారు.

మనసులు లేని మనుషులకన్నా, అలా ప్రశాంతంగా వున్న ఆ ప్రకృతి ఒడిలోనే వారు ఎనలేని ఓదార్పుని పొందారు.

* * *

పొద్దున్నే భర్తని నిద్రలేపడానికి వచ్చిన సరోజ బిత్తరపోయింది.

అతనిలో చలనంలేదు.

అతని చేతిలో ఇరుక్కుని వున్న ఉత్తరాన్ని తీసి చదివింది.



## స్థిరత్వం

"మగాళ్ళకంటే ఆడవాళ్ళకు స్థిరత్వం ఎక్కువ" అన్నాడు అప్పారావు.

"ఎలా చెప్పగలవ్!" తక్కున అడిగాడు ఆనందరావు.

"మా ఇంటి పక్కావిడ పదేళ్ళబట్టీ ఇరవై అయిదేళ్ళలోనే వుంది" చెప్పాడు అప్పారావు.

–సి. మంగపతిరావు (సికింద్రాబాద్)

రా సరూ !

నేనింక లేనని బాధపడకు. నిజానికి. నామీద ఏనాడైతే నిందలు మోపబడ్డాయో ఆనాడే చచ్చిపోయాను. నాకు జీవించే ఆశ ఏ కోశానా లేదు. నీకు అన్యాయం చేస్తున్నందుకు క్షమించు.

సరూ ఒక్కమాట,

దీనికి కారణమయిన వారినెవ్వరినీ ఏమీ ప్రశ్నించకు. మనల్ని ఎవరూ అర్థం చేసుకోరు. ఎవరూ ఏ సహాయమూ చేయరు. నీ౦.

బుజ్జిగాడికి నా ముద్దులు.

ఆమె కంటినుంచి కన్నీరు నిశ్శబ్దంగా ఆనకట్టలేని ప్రవాహంలా సాగిపోతోంది.

ఆమె ముందు అంతా శూన్యం.

*　　*　　*

భర్త శవం ముందు కూర్చున్న సరోజ ఒకసారి తనచుట్టూ చూసింది.

ఎందరో...మహానుభావులు.

ఎంత సానుభూతి...ఎంత నటన.

వారిని చూస్తున్నకొద్దీ ఆమెలో కోపం రగిలిపోతోంది.

కళ్ళు నిప్పులు చెరుగుతున్నాయి.

తమ కమ్మని కలలని సర్వనాశనం చేసేసిన ఆ పెద్దలమీద కసి.

లేచి అందరి కళ్ళలోకి సూటిగా చూసింది.

ఏ పనినయితే తన భర్త చేయద్దన్నాడో ఆ పనే చేసింది.

అందరినీ నిలదీసి తన భర్త తప్పేమిటో చెప్పమంది.

"నువ్వు లంచాలు తీసుకున్నా పెద్దమనిషిగా చలామణీ అవుతున్నావు. కానీ ఏ పాపమూ ఎరగని నా భర్తని హత్య చేశారు. ఎందుకు అంటూ అడిగింది ఓ ఖద్దరు పంచాయన్ని.

నువ్వు, నువ్వు...నువ్వు...నువ్వు గడ్డితినే పనులు చేస్తే మాత్రం తప్పులేదా?

అలా ఒక్కొక్కరినీ తలలు వంచుకునేలా ప్రశ్నలు వేసింది.

కొన ఊపిరితో వున్నవాడని మంత్రం వేసినట్లు బతికించేయలేదని నా భర్తని నానామాటలూ అన్నారు.

ఏం, డాక్టరంటే దేవుడా?

ఇప్పుడు నేనడుగుతాను, నా భర్తని బతికించి నాకివ్వండి.

నా బిడ్డ ఉజ్వల భవిష్యత్తు నాక్కావాలి.

మీరే ఆయన్ని హత్య చేశారు.

నా భర్త నాక్కావాలి.

ఆమె అరుస్తోంది, నవ్వుతోంది. అందులో దుఃఖం వుంది. కానీ ఎవ్వరికంటా పడలేదు.

బుజ్జిగాడు బిక్కమొహంతో పిచ్చిదానిలా నవ్వుతున్న తల్లిని చూస్తూ ఉండిపోయాడు.

ఎవరూ ఆమె మనోవేదనని అర్థంచేసుకోలేదు కానీ......

"పాపం పిచ్చిదయిపోయింది"

"పాపం పిచ్చిపట్టింది" అంటూ ఒక్కొక్కరూ ఒక్కొక్క కామెంటు చేస్తూ నిజంగా పిచ్చిలేని ఆమెకి పిచ్చినంటగట్టేసి దూరంగా తప్పుకున్నారు. ✱


చదవండి! చదివించండి!

వెలువడినవి
శ్రీ కవితా వారి
కొత్త నవలలు

**ప్రేమంటే ఏమిటి?**
డా. కె.వి. కృష్ణ కుమారి
రూ 10-50

**ప్రేమ చక్రవర్తి**
సరోజిని భీమరాజు
రూ 20-00

**రుగుటుదాలు**
డా.కె.వి. కృష్ణకుమారి
రూ. 9-00

**వెన్నెల వేడి**
(ఆంధ్రజ్యోతి దినపత్రిక సీరియల్)
కొండముది శ్రీరామచంద్రమూర్తి
రూ 10-50

* అన్ని బుక్ షాపులలోను దొరకును. లేదా మాకు వ్రాయండి!

వివరాలకు:
**శ్రీ కవితా పబ్లికేషన్స్**
విజయవాడ-520002



**PARAS SUPER SOUND TRANSISTOR**

2 BAND



★ High Impact Unbreakable Beautiful Sun Mica Cabinet
★ No Need Of License Under Government Notification
★ Clear and Sweet Sound
★ Two Years Guarantee
★ Beautiful Foam Packing

Actual Price Rs. 360
But now only for Rs. 190

LISTEN THE BEST MUSIC WITH PARAS SUPER SOUND TRANSISTOR

**YUVRAJ MIXER CUM GRINDER**
MULTI-MIX



★ Stainless Steel Jar & Stainless Steel Grinder
★ One year guarantee
★ Double Speed
★ A [illegible]utiful gift with the Mixer

Actual Price Rs. 550
But now only for Rs. 280

Need of Every good home YUVRAJ MIXER CUM GRINDER

Inclusive postage packing & taxes etc.

Get them at your home by writing a letter to our company. Mention clearly the item you want. Please write us in English only.

**JHONSON & CO.** (AB-2)
POST BOX NO. 6565, RAJOURI GARDEN
NEW DELHI-110027